


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 14 ఫిబ్రవరి 2026 5 పేజీలు




## నిజామాబాద్ కార్పొరేషన్‌లో బీజేపీ అతిపెద్ద పార్టీ

**- 60 డివిజన్లలో స్పష్టమైన ఆధిక్యం...**

**- కాంగ్రెస్, ఎంఐఎం తర్వాతి స్థానాల్లో**

సూర్య, నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అతిపెద్ద పార్టీగా అవతరించింది. మొత్తం 60 డివిజన్లలో బీజేపీ 28 స్థానాలు గెలుచుకుని ముందంజలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 18 డివిజన్లు సాధించగా, ఎంఐఎం 13 స్థానాలు దక్కించుకుంది. బీఆర్ఎస్ ఒక డివిజన్‌లో విజయం సాధించింది.

## కామారెడ్డి మున్సిపల్‌లో ఉత్కంఠ పోరు

**- కాంగ్రెస్ 19, బిజెపి 16, బిఆర్ఎస్ 11, ఇండిపెండెంట్లు 03**

**- చైర్మన్ పీఠంపై వీడని ఉత్కంఠ**

సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి



## భీమ్‌గల్‌లో హస్తం హవా

సూర్య భీమ్‌గల్



## మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ అభ్యర్థులు.

సూర్య ఎల్లారెడ్డి



## కాంగ్రెస్ ఖాతాలో ఆర్మూర్ మున్సిపల్...

**- 19 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు..**

**- 8 స్థానాలు దక్కించుకున్న బిజెపి, ఐదు స్థానాలతో సరిపెట్టుకున్న బిఆర్ఎస్**

**- 1 స్థానంలో ఎంఐఎం,3 స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థుల విజయం.**

సూర్య ఆర్మూర్ ప్రతినిధి.



## బోధన్ మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

**- రెండవ స్థానంలో ఎంఐఎం**

సూర్య బోధన్













# నిజామాబాద్ కార్పొరేషన్‌లో బీజేపీ అతిపెద్ద పార్టీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

డివిజన్ల వారీగా ఫలితాలను పరిశీలిస్తే నగరంలో ప్రధాన పార్టీల మధ్య పోటీ తీవ్రంగా సాగినట్టు స్పష్టమవుతోంది. ప్రారంభ డివిజన్లలోనే బీజేపీ వరుస విజయాలు నమోదు చేయగా, మధ్య మరియు చివరి దశల్లో కాంగ్రెస్, ఎంఐఎం తమ ప్రభావాన్ని చూపించాయి. కొన్ని ప్రాంతాల్లో ఎంఐఎం వరుస విజయాలు సాధించడం విశేషంగా నిలిచింది. ఫలితాల అనంతరం నగర రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెరపైకి వచ్చాయి. కార్పొరేషన్ పాలనలో ఎవరు ఆధిక్యం సాధిస్తారన్నదిపై చర్చ కొనసాగుతోంది. ప్రధాన పార్టీల శ్రేణుల్లో ఉత్సాహం నెలకొనగా, మేయర్ ఎన్నిక దిశగా రాజకీయ కదలికలు వేగం పుంజుకునే అవకాశం ఉంది.

**డివిజన్ల వారీగా విజేతలు:**

1 కాంగ్రెస్ । 2 బీజేపీ । 3 బీజేపీ । 4 బీజేపీ । 5 బీజేపీ । 6 బీజేపీ । 7 బీజేపీ । 8 బీజేపీ । 9 కాంగ్రెస్ । 10 కాంగ్రెస్

11 కాంగ్రెస్ । 12 కాంగ్రెస్ । 13 కాంగ్రెస్ । 14 ఎంఐఎం । 15 కాంగ్రెస్ । 16 బీజేపీ । 17 బీజేపీ । 18 బీజేపీ । 19 బీజేపీ । 20 బీజేపీ

21 కాంగ్రెస్ । 22 బీజేపీ । 23 బీజేపీ । 24 బీజేపీ । 25 బీజేపీ । 26 బీజేపీ । 27 బీజేపీ । 28 బీజేపీ । 29 ఎంఐఎం । 30 ఎంఐఎం

31 ఎంఐఎం । 32 ఎంఐఎం । 33 కాంగ్రెస్ । 34 బీజేపీ । 35 బీజేపీ । 36 బీజేపీ । 37 బీఆర్ఎస్ । 38 కాంగ్రెస్ । 39 బీజేపీ । 40 కాంగ్రెస్

41 కాంగ్రెస్ । 42 బీజేపీ । 43 కాంగ్రెస్ । 44 బీజేపీ । 45 బీజేపీ । 46 ఎంఐఎం । 47 కాంగ్రెస్ । 48 బీజేపీ । 49 కాంగ్రెస్ । 50 బీజేపీ

51 ఎంఐఎం । 52 ఎంఐఎం । 53 ఎంఐఎం । 54 ఎంఐఎం । 55 ఎంఐఎం । 56 ఎంఐఎం । 57 ఎంఐఎం । 58 కాంగ్రెస్ । 59 కాంగ్రెస్ । 60 కాంగ్రెస్.

# కామారెడ్డి మున్సిపల్‌లో ఉత్కంఠ పోరు

## - కాంగ్రెస్ 19, బిజెపి 16, బిఆర్ఎస్ 11, ఇండిపెండెంట్లు 03 - చైర్మన్ పీఠంపై వీడని ఉత్కంఠ

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి,**

కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ మెజార్టీ కౌన్సిలర్లు గెలుపొందారు. చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీకి చెందినవారు అధిరోహించనున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ని మున్సిపాలిటీలో చైర్మన్ పీఠం పై పీఠముడి విడలేదు. మెజార్టీ స్థానాలు కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు సాధించక పోవడంతో చైర్మన్ ఎవరు అవుతారని ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన 19 మంది కౌన్సిలర్లు, బిజెపికి చెందిన 16 మంది కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ కు చెందిన 11 మంది కౌన్సిలర్లు గెలుపొందగా ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. చైర్మన్ పీఠం పొందాలంటే 25 మంది కౌన్సిలర్ల మెజార్టీ ఉంటేనే ఆ పార్టీకి చెందిన వారు చైర్మన్ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి చెందిన 19 మంది కౌన్సిలర్లు గెలుపొందడంతో ఇండిపెండెంట్ అభ్యర్థుల ముగ్గురిని కాంగ్రెస్లో చేర్చుకోవడంతోపాటు ఎంపీ ఓటు, ఎమ్మెల్సీ ఓటుతో చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పావులు కలుపుతుంది. బిజెపి కూడా చైర్మన్ పీఠాన్ని దక్కించుకు నాలా వద్ద అనే ఆలోచనలో పార్టీ నేతలు ఉన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే బిజెపికి చెందిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఉండడంతో తన ప్రెస్టేజికే సవాల్ గా మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. 16 కౌన్సిలర్ స్థానాలను గెలుపొందగా మరికొన్ని స్థానాలు కొద్ది మెజార్టీతోనే చేజారిపోయాయి. బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 11 మంది కౌన్సిలర్లు గెలుపొందడంతో వారి మద్దతు కాంగ్రెస్కి ఇస్తే చైర్మన్ పీఠం కాంగ్రెస్కు దక్కనుంది. బిజెపికి మద్దతు ఇస్తే బిజెపి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోనుంది. వైస్ చైర్మన్ స్థానాన్ని టిఆర్ఎస్ కు ఇస్తే ఆ పార్టీకి చైర్మన్ స్థానానికి మద్దతు తెలిపే ఆలోచనలో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు. స్థానిక నేతలకు హై కమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకోమని చెప్తే అదేవిధంగా నడుచుకునేలా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు మెజార్టీ స్థానాలు దక్కించుకోకపోవడంతో చైర్మన్ పీఠం పై పీఠముడి నెలకొంది.

**- క్యాంపు లోకి వెళ్లిన కాంగ్రెస్ టిఆర్ఎస్, కౌన్సిలర్లు**

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకునేందుకు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లను క్యాంపుకు తరలించారు. ఇండిపెండెంట్ లను తమ పార్టీలోకి రావాలని ప్రయత్నాలు కాంగ్రెస్ ముమ్మరం చేసింది. బిఆర్ఎస్ కౌన్సిలర్లు మద్దతు కీలకంగా మారనుంది. బి ఆర్ ఎస్ కౌన్సిలర్ కాంగ్రెస్కు మద్దతిస్తే కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. టిఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా క్యాంపుకు తరలి వెళ్లినట్లు సమాచారం ఈ మేరకు టిఆర్ఎస్ కౌన్సిలర్ అందరూ క్యాంపుకు తరలించినట్లు టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. బిజెపికి బిఆర్ఎస్ మద్దతి ఇస్తే చైర్మన్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు ఎవరికి ఉంటుందో నన్న ఉత్కంఠ నెలకొంది. కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో హంగు తీర్పును ప్రజలిచ్చారు. ప్రధాన పార్టీలకు పూర్తిస్థాయి మెజార్టీ దక్కకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ మద్దతు కాంగ్రెస్ పార్టీకి కీలకం గా మారింది. మొదటి రౌండులో 35 కౌన్సిలర్ స్థానాల రిజల్ట్ ప్రకటించారు. రెండవ విడతలో 14 కౌన్సిలర్ స్థానాల కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.

**- కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం సమీపంలో నీ గోదాంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగువాన్ పరిశీలించారు. ఎన్నికల ఇన్చార్జి అధికారులను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీడియా ప్రతి నిధులతో మాట్లాడారు. కనీస సౌకర్యాలు కల్పించలేదని మీడియా ప్రతినిధులు కలెక్టర్కు వివరించారు. వెంటనే డిపిఆర్ఓ అని పిలిచి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి పోలీస్ బందోబస్తు తీరును పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం సమీపంలో ఐదుఅంచల భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేయడంతో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు.

# భీమ్‌గల్‌లో హస్తం హవా

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మున్సిపల్ రెండో విడుత సాధారణ ఎన్నికల్లో హస్తం పార్టీ హవా కొనసాగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభం అయిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 11 వరకు సాగింది. కాంగ్రెస్ పార్టీ 1 వార్డు ఆరెపల్లి శ్రీజ, రెండో వార్డు పర్స కుశలత, మూడో వార్డు తోట సతీష్, 6 వ వార్డు బోదిరే నాగమణి, 7వ వార్డు అంజుమ్ అలీ, 8 వ వార్డు సందీప్, 10వ వార్డు సంటి లత, 11వ సంగ్యా నాయక్ గెలుపొందారు. బీఆర్ఎస్ నుండి 4వ వార్డు గున్నాల లక్ష్మి, 5వ వార్డు బోదిరే లావణ్య, 9వ వార్డు నీలం రవి, 1 వ వార్డు మల్లెల అనుపమ విజయం సాధించినట్టు అధికారులు తెలిపారు. కాంగ్రెస్ 8 స్థానాలు, బీఆర్ఎస్ 4 స్థానాలు కైవసం చేసుకున్నాయి.




**- పీసీసీ ని కలిసిన కాంగ్రెస్ విజేతలు**

భీమ్‌గల్ మున్సిపల్ రెండో విడుత సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ ల ఆధ్వర్యంలో పీసీసీ ని నూతన కౌన్సిలర్ సభ్యులు కలిశారు. విజయం సాధించిన కౌన్సిలర్ లకు పీసీసీ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని నమ్మి విజయం అందించిన భీంగల్ పట్టణ ప్రజలకు పీసీసీ ధన్యవాదములు తెలిపారు. పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఈ సందర్భంగా పీసీసీ పేర్కొన్నారు. నూతన కౌన్సిలర్లు సంటి లత, ఆరెపల్లి శ్రీజ, పర్స కుశలత, తోట సతీష్, బోదిరే నాగమణి, అంజుమ్ అలీ, సందీప్, సంగ్యా నాయక్ లతో పాటు పార్టీ మండల అధ్యక్షులు బోదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు నర్సయ్య తదితరులు ఉన్నారు.

# బోధన్ మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

## - రెండవ స్థానంలో ఎంఐఎం

**సూర్య బోధన్**

బోధన్ మునిసిపాలిటి ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. మొత్తం వార్డులలో జరిగిన పోటీలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్తానాలు కైవసం చేసుకుంది. తాజా ఫలితాలలో పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేచింది. మొత్తం పలితాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ 17 వార్డుల్లో విజయం సాధించగా, (ఎంఐఎం) 12 వార్డుల్లో గెలుపొందింది. (బిఆరఎస్) 5 స్థానాలు దక్కించుకోగా, (బిజెపి) 3 వార్డుల్లో విజయం సాధించింది. ఒక వార్డులో స్వతంత్ర అబ్యర్థి గెలుపొందారు. ఈ ఫలితాలలో మునిసిపాలిటిలో కాంగ్రెస్ పార్టీకి ఛైర్మన్ పీఠం దక్కే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. అయితే ఇతర పార్టీల మద్దతు, రాజకీయ వ్యూహాలు కూడా కీలకంగా మారే అవకాశముంది. ఎంఐఎం గణనీయమైన స్తానాలు సాదించడం ద్వారా పట్టణ రాజకీయాల్లో తన ప్రభావాన్ని చాటుకుంది. ఫలితాల నేపథ్యంలో విజేత అభ్యర్థుల అనుచరులు సంబరాలు జరుపుకోగా ఓటమి చెందిన పార్టీలు ఫలితాలపై విశ్లేషణలో నిమగ్నమయ్యాయి. మొత్తం మీద బోధన్ పట్టణంలో రాజకీయ ఉత్కంఠకు తెరపడగా, కొత్త పాలన ఎలా ఉండబోతుందన్న దానిపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

## కాంగ్రెస్ ఖాతాలో ఆర్మూర్ మున్సిపల్...

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి.**

ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు తమదైన శైలిలో తీర్పునిచ్చారు. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో అధికార పార్టీ కాంగ్రెస్ కు చెందిన 19 మంది అభ్యర్థులు విజయం సాధించారు. 8 స్థానాలను బిజెపి అభ్యర్థులు దక్కించుకోగా, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు అభ్యర్థులు విజయ కేతనం ఎగిరేశారు. ఒక స్థానంలో ఎంఐఎం అభ్యర్థి గెలుపొందగా, ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. ఊహించని రీతిలో అభ్యర్థులకు ఓటర్లు పట్టం కట్టారు. దీంతో చైర్ పర్సన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా కౌన్సిలర్ పదవిని అందుకోనున్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుండి పోటీచేసిన అభ్యర్థులతో పాటు అభ్యర్థుల మద్దతు దారులు పెద్ద ఎత్తున ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిప్రి రోడ్డు వెళ్లే స్థలానికి చేరుకున్నారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘాను కట్టుదిట్టం చేశారు.

విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు..2 వార్డులో నాగేంద్ర, 4 వార్డులో సృజన్ కుమార్, 5 వార్డులో బండారు శాల గీతా ప్రసాద్, 6 వార్డులో షేర్ల మమత గంగాధర్ గౌడ్, 11 వార్డులో కాటిపల్లి వెంకట్ రెడ్డి, 12 లో తాటి నీలిమ హనుమాన్లు, 13 వార్డులో కొడిగెల మల్లయ్య, 14 వార్డులో రహీం సహీఫ్, 15 వార్డులో గోనె లహరి, 20 లో ఆరిఫా , 24 వార్డులో మేడిదల వెంకట రవి గౌడ్, 25 లో భూపేందర్, 26 వార్డులో జో శ్రీనివాస్, 29 లో తిరుమల సుమన్, 31 వార్డులో గంగా ప్రసాద్, 33 లో బోగడమీది రాణి సుమన్, 34 వార్డులో నర్మే నవీన్, 35 లో సడక్ వినోద్, 36 వార్డులో బారడ్ గంగామణి విజయం సాధించారు. బిజెపి పార్టీ అభ్యర్థులు 35 వార్డులో యామాద్రి కవిత భాస్కర్, 7 లో ఖాందేశ్ ప్రశాంత్, 9 వ వార్డులో పోచంపల్లి శ్రీనివాస్, 16 లో దొండి కవిత ఈశ్వర్, 18 వార్డులో శ్రావణ్ కుమార్, 21 లో అనూష అరుణ్, 23 వార్డులో బొట్టు రాజు, 32 వార్డులో బొచ్కర్ పాన్ శ్రీనివాస్ లు విజయం సాధించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు...8 వార్డులో డిచల్లి శారద, 10 లో నయీమ్, 17 వార్డులో రహిమతున్నీసా, 28 లో నజియా తాసిన, 30 వార్డులో పృథ్వీరాజ్ లు గెలిచారు. ఎంఐఎం పార్టీ తరపున... 22 వార్డులో హర్షిది బేగం జహీర్ అలీ, స్వతంత్ర అభ్యర్థులు...1 వార్డులో ఫాతిమా సల్మాన్, 19 వార్డులో దియా అగర్వాల్, 27 లో సమీనా బేగం ఇలియాస్ లను విజయం సాధించారు....

**-కొత్త వారికి దక్కనున్న అధికారం...**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో జరిగిన ఎన్నికల్లో ఓటర్లు వినూత్నమైన రీతిలో తమ తీర్పును వెల్లడించారు. అంతగా రాజకీయ అనుభవం లేని మహిళ కౌన్సిలర్లు చైర్పర్సన్ పీఠాన్ని అధిరోహించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎందుకంటే కాంగ్రెస్ సీనియర్ నాయకులుగా ఉన్న ఏబి శ్రీనివాస్ టిపిసిసి అధికార ప్రతినిధి, ఖండేష్ శ్రీనివాస్, గడ్డం మారుతి రెడ్డి లు వారి సతీమణులను పోటీ చేయించారు. అయితే అనుకోని విధంగా బరిలో ఉన్న 17వ వార్డు ఏబి శ్రీదేవి, 18 వ వార్డు కాందేశ్ సంగీత శ్రీనివాస్, 19వ గడ్డం జ్యోతి మారుతి రెడ్డి లు ఓటమి పాలయ్యారు. దీంతో ఒక్కసారిగా చైర్పర్సన్ కోసం వేసుకున్న ప్లాన్ అంతా మారిపోయింది. కాగా ప్రస్తుతమున్న ఆశావాహులు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి లతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొని వారిని ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నట్లు సమాచారం. దీంతో ఊహించని రీతిలో నూతనంగా ఎన్నికైన వారికి అవకాశం దక్కనుంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన పెద్దలు ఎవరి వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికలలో కీలకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు ఆర్మూర్, బోధన్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో పోలైన ఓట్లను సంబంధిత కౌంటింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం లెక్కింపు జరిపారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగగా, బోధన్ మున్సిపల్ కౌంటింగ్ విజయ మేరీ హైస్కూల్ లో, ఆర్మూర్ మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ మున్సిపాలిటీ ఓట్లను భీంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఎన్నికల అబ్జర్వర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర జిల్లా అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరిపారు. ఉదయం 7.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, స్ట్రాంగ్ రూమ్ ల నుంచి క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించి, ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంటదివెంట బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలను వెల్లడించారు. మధ్యాహ్నం సమయానికే జిల్లాలోని బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు పూర్తవగా, అత్యధికంగా 60 డివిజన్లు కలిగి ఉండడం వల్ల నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు కూడా కొనసాగింది. అన్ని అంశాలను పరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కాగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రాలను సందర్శిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ట్రాన్స్కో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను జరిపించారు.

## కౌంటింగ్ సెంటర్ వద్ద జర్నలిస్టుల ధర్నా ఆందోళన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కనీస సౌకర్యాలు లేవని సమాచార సేకరణకు సమాచారం పంపడానికి ఏర్పాటు చేయలేదని జర్నలిస్టుల ధర్నా అధికారుల వైఖరిపై వ్యతిరేకంగా నినాదాలు రిటర్నింగ్ ఆఫీసర్ రావాలని నినాదాలు పోలింగ్ నాడు కూడా కామారెడ్డి జిల్లాలో జర్నలిస్టుకు పాసులు ఇవ్వలేదని నినాదాలు కౌంటింగ్ సెంటర్ వద్ద కనీస సౌకర్యాలు లేవని నిరసన నినాదాలు డిపిఆర్ఓ వైఖరి పై నిరసనలు నినాదాలు కనీస సౌకర్యాలు ఎల్ఇడి సౌకర్యం సమాచార సేకరణకు సమాచారం పంపడానికి ఏలాంటి సౌకర్యాలు ఏర్పాట్లు చేయలేదని నిరసనలువార్త సేకరణకు పంపడానికి ఏర్పాటు చేయలేదని నిరసనలు జర్నలిస్టులు నిరసన నినాదాలు కనీసం వాటర్ సౌకర్యం లేదని నిరసనలు అధికారుల పోలీసుల వైఖరిపై నిరసనలు నినాదాలుఅన్ని కలిపి జర్నలిస్టుల యూనియన్లు కలిపి ధర్నా నిరసననిరసన బైఠాయింపులు చేపట్టారు.అన్ని జర్నలిస్టుల సంఘాల నాయకులు రజినీ కాంత్ ముదాం వెంకటిపి శ్రీనివాస్ మోసర్ల శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల చారి అంజి భాస్కర్ దశ గౌడ్ సునీల్ సిద్దిరాములు సాయిలు రాములు వెంకటేష్ ఇంజమూరి వెంకటిటిడబ్ల్యూజేఎఫ్ నాయకులు విజయానంద్ చారి ప్రవీణ్ గౌడ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు,భింగల్ మున్సిపాలిటి లో కాంగ్రెస్ విజయం సాధించడంతో బాల్కొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నర్సరీ సందర్శించిన అడిషనల్ డీఆర్డీఏ


**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం అడిషనల్ డీఆర్డీఏ వామన్‌రావు నర్సరీని సందర్శించారు. వరల్డ్ వాటర్ డే సందర్భంగా నర్సరీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మొక్కలకు నీరు పోశారు. నీటి సంరక్షణతో పాటు మొక్కల పెంపకం పర్యావరణ రక్షణకు కీలకమన్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ విధానాలను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఒకే పార్టీ నుండిగెలిచిన భార్యాభర్తలు

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో భార్యా భర్తలిద్దరూ బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేశారు. 46వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థిగా గెరిగంటి స్వప్న గెలుపొందారు. ఆమె భర్త 47 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా గెరిగంటి లక్ష్మీనారాయణ గెలుపొందారు. ఒకే ఇంటి లోని వారు ఒకే పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందడం కామారెడ్డిలో చర్చ నీ అంశంగా మారింది. భార్యాభర్తలను గెలిపించిన ఓటర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్యకర్తలు భార్యాభర్తల ఇద్దరుని ఘనంగా సన్మానించి ఊరేగింపుగా తీసుకువెళ్లారు.

## బాన్సువాడలో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి/ బాన్సువాడ,**



జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, స్థానిక సరస్వతి శిశు మందిర కళాశాలలో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుకళాశాల ప్రిన్సిపల్ నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు ఏ ఎం వి ఐ కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏ ఎమ్ వి ఐ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించా రు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.

## సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల కోర్డినేషన్ మెంబర్ మనిగిరి నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ ఘన విజయం సాధించిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నామని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా మండల కోర్డినేషన్ మెంబర్ మనిగిరి నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్మోహన్ కృషి ఫలితమే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మసుల కృష్ణమూర్తి,చాకలి రమేష్, మసుల శివ్వయ్య,చాకలి కుమార్,సురంపల్లి యాదగిరి,సంజీవరెడ్డి,బాసు చంద్రం,చింతకుంట విష్ణును, దుర్గాపతి,గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశాం

### కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



శుక్రవారం వెలువడిన మున్సిపాలిటీల ఎన్నికల ఫలితాల్లో కామారెడ్డి జిల్లాలో క్లీన్ స్వీప్ చేశామని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. మున్సిపాలిటీల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన బిచ్కుంద లో మాట్లాడారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో బడుగు బలహీన వర్గాలకు పేదలకు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ఆదరిస్తున్నారు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని పేదల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుంది అన్నారు. జిల్లాలో జరిగిన మున్సిపాలిటీల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు ఆయన అభినందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉంటూ ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాలతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన అభ్యర్థులు అందరూ తమ తమ వార్డుల్లో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో ఘనంగా సరస్వతి వార్షికోత్సవం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యజ్ఞము నిర్వహించి గణేష్ విగ్రహాన్ని పున ప్రతిష్ఠించారు. పాఠశాలలో అమ్మవారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించి పాఠశాల విద్యార్థులకు అన్న ప్రసాదం అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కే రామలక్ష్మి, వెంకటేశ్వర హై స్కూల్ హెడ్ మాస్టర్ కే సుబ్బారెడ్డి, మదర్ థెరిసా హైస్కూల్ హెడ్ మాస్టర్ నర్సింహారెడ్డి లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని బలాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవ వేడుకలు నిర్వహిం చడం జరిగిందని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు దామోదర్ తెలిపారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులు ఉపా ధ్యులుగా మారి పాఠాలు బోధిస్తూ,పాఠశాల కార్యక్రమాలు నిర్వహించా రన్నారు.ప్రధానోపాధ్యాయినిగా 5 వ తరగతి విద్యార్థి మనీషా విధుల్లో చక్కని ప్రతిభ కనబరిచిందని పేర్కొన్నారు.సబ్జెక్టు ఉపాధ్యాయులుగా,వ్యాయా మ ఉపాధ్యాయులుగా,అటెండర్ గా విద్యార్థులు స్వయం పాలన వేడుకలో మంచి ప్రతిభను చూపారని కొనియాడారు.విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి అన్నారు.ఉపాధ్యాయ వృత్తి శ్రమతో కుడుకున్నదైనా విద్యార్థులకు బోధన చేయడం,సంతోషం కలిగిస్తుం దన్నారు.ఈ సందర్భంగా స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు అను భావలను పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ,శివానంద,విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్‌లో గెలిచిన అభ్యర్థులు వీరే

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మున్సిపల్ లో 49 వార్డుల కౌంటింగ్ ఎస్పీ కార్యాలయం సమీపంలోని గోదాంలో శుక్రవారం నిర్వహించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహేష్, రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ మోతిలాల్, మూడో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్ బబ్లు, నాలుగవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జావిద్, ఐదవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి త హసీన్ ఉన్నిసా, ఆరవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నీట్టు గంగాధర్, 7వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఫారిన్, ఎనిమిదో వార్డ్ బిజెపి అభ్యర్థి శ్రీధర్ రెడ్డి, తొమ్మిదవ వార్డ్ బిజెపి అభ్యర్థి నరేందర్ రెడ్డి, పదవ వార్డ్ బిజెపి అభ్యర్థి కాసర్ల మాధవి, 11వ వార్డు బిజెపి అభ్యర్థి కాసర్ల రాణి శ్రీనివాస్, 12వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి, 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి లలిత, 14వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రామ్ శెట్టి హర్షిత, 15వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సూరోజ్ వనిత, 16వ వార్డ్ బిజెపి అభ్యర్థి యాడారం ప్రియాంక, 17 వ వార్డు బి.ఆర్.ఎస్




అభ్యర్థి లోలం శ్రీనివాస్, 18 వ వార్డు, 19వ వార్డు బిజెపి అభ్యర్థి భాను ప్రకాష్, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కళ్లెం సావిత్రి, 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తాటి లావణ్య, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆఫ్రిన్ సుల్తానా, 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సుల్తానా బేగం, 24వ వార్డ్ 25వ వార్డు బిజెపి అభ్యర్థి డాకి అరవింద్ రాజ్, 26వ వార్డు బిజెపి అభ్యర్థి గంట మధు కృష్ణ, 27వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి గోపు బాలమణి, 28వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మామిండ్ల లక్ష్మణ్, 29వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంజాద్, 30 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఫాతిమా, 31 వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి సయ్యద్ అజీజ్, 32 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గ్యార అఖిల, 33 వ వార్డు బిజెపి అభ్యర్థి కుంటా లక్ష్మారెడ్డి, 34వ వార్డు బిజెపి అభ్యర్థి గాండ్ల సుజిత, 35వ వార్డు బిజెపి అభ్యర్థి భోజన్న గారి వినోద, 36వ వార్డు బిజెపి అభ్యర్థి కైరాహుల్ గౌడ్, 37వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి అరకల ప్రభాకర్ యాదవ్, 38వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఇప్ప ఉమారాణి, 39వ వార్డ్ బిజెపి అభ్యర్థి మోటూరి శ్రీకాంత్, 40 వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి సాహెబ్ నాగమణి, 41వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కాళ్ల రాజమణి, 42వ వార్డు బిజెపి అభ్యర్థి పెద్ద బోయిన శ్వేత, 43 వ వార్డు బిజెపి అభ్యర్థి తోట వంశీకృష్ణ, 44వ వార్డు బిజెపి అభ్యర్థి ప్రీతి, 45వ వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి పిట్ల వేణుగోపాల్, 46వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి స్వప్న, 47 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి లక్ష్మీనారాయణ, 48 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ సుల్తానా, 49వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పేరు లో గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు, వారికి కౌన్సిలర్ లు గా నియామక పత్రాన్ని అందజేశారు.

# బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

**- గెలుపు సంబురాల్లో కాంగ్రెస్ శ్రేణులు - మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం వెలువడిన బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో మొత్తం 12 వార్డులకు గానూ 10 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 2 విజయం సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు స్వీట్లు పంచుకొని గెలుపు సంబురాలు జరుపుకున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ లను భారీ పూల మాలతో కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఎలె మల్లికార్జున్ లు గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు



శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కాంగ్రెస్ పార్టీకి ఇంతటి ఘన విజయాన్ని ఇచ్చిన బిచ్కుంద మున్సిపాలిటీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన ఈ గెలుపుతో నా భాద్యత రెట్టింపు అయ్యిందని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. 1వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన, సాధారణ కార్యకర్త గోనె గంగారాం భార్య గోనె హన్మవ్వ గెలుపు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు ప్రజా ప్రభుత్వం పై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో బిచ్కుంద మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలతో పాటు అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ ఇచ్చినట్లుగా బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రతీ ఒక్క వార్డును సమగ్రంగా అభివృద్ధి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. గెలుపొందిన అభ్యర్థులు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, వార్డు అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భీమ్‌గల్‌లో హస్తం హవా.....

**సూర్య, భీమ్‌గల్ :**




భీమ్‌గల్ మున్సిపల్ రెండో విడుత సాధారణ ఎన్నికల్లో హస్తం పార్టీ హవా కొనసాగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సొంత మండలం కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి. ముత్యాల సునీల్ కుమార్, రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్రి అనిల్, సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దీంతో 12 వార్డుల్లో 8 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభం అయిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 11 వరకు సాగింది. కాంగ్రెస్ పార్టీ 1 వార్డు ఆరెపల్లి శ్రీజ, రెండో వార్డు పర్స కుశలత, మూడో వార్డు తోట సతీష్, 6 వ వార్డు బోదిరే నాగమణి, 7వ వార్డు అంజుమ్ అలీ, 8 వ వార్డు సందీప్, 10వ వార్డు సంటి లత, 11వ సంగ్యా నాయక్ గెలుపొందారు. బీఆర్ఎస్ నుండి 4వ వార్డు గున్నాల లక్ష్మి, 5వ వార్డు బోదిరే లావణ్య, 9వ వార్డు నీలం రవి, 1 వ వార్డు మల్లెల అనుపమ విజయం సాధించినట్టు అధికారులు తెలిపారు. కాంగ్రెస్ 8స్థానాలు, బీఆర్ఎస్ 4స్థానాలు కైవసం చేసుకున్నాయి.

## ఆదర్శ కళాశాలలో ఘనంగా వీడ్కోలు

**సూర్య నాగిరెడ్డిపేట్,**



మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులు త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికలు రూపొందించుకుని సిద్ధం కావాలని సూచించారు. విజయానికి సత్వరమార్గం లేదని, నిరంతరం కృషి చేస్తూ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఇంటర్మీడియట్ తర్వాత విద్యార్థులు జీవితంలో నిజమైన సవాళ్లను ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన విద్యార్థులకు చెప్పారు. జీవితంలోని ఈ కీలకమైన దశలో తీసుకున్న తప్పుడు నిర్ణయాలు అందరినీ ఇబ్బందుల్లో పడేస్తాయని, సరైన నిర్దేశాలు ఎన్నుకొని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

**- ఎమ్మెల్యే వేముల**

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపల్ రెండో విడుత సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మీడియా కు ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీ కి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయం కొరకు కష్టపడ్డ ప్రతి నాయకుడు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. గెలుపునకు పొంగి పోకుండా, ఓటమికి కుంగి పోకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవవిస్తున్నామని అన్నారు. ఓటమి చెందినప్పటికి ప్రజల పక్షాన నిలబడి, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ఎప్పటికి ప్రజలతో కలిసి పని చేస్తూ సమస్యల పరిష్కారం కొరకు పార్టీ కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసం నిల బెట్టుకుని పారదర్శకంగా పని చేస్తారని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## నాగిరెడ్డి పేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు.

**సూర్య నాగిరెడ్డిపేట్**



ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల మండల కేంద్రం లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 11 వారులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మున్సిపల్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ విజయాలు భవిష్యత్ ఎన్నికలకు బలమైన పునాది వేశాయన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నాయకత్వంపై పార్టీ శ్రేణులు ప్రశంసలు కురిపించారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమయ్యాయని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ,మైనార్టీ అధ్యక్షులు ఇమామ్,నాగిరెడ్డిపేట గ్రామ సర్పంచ్ మన్నే వెంకట్, గోపాల్ పెట్ ఉపసర్పంచ్ గులాం హుస్సేన్, సీనియర్ నాయకులు సుధాకర్,ఫారూఖ్, సురేందర్ గౌడ్,సంగయ్య, బండ బాబు, హనుమాన్లు, నర్సింహారెడ్డి, మహేష్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకురాలు

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



భారత స్వాతంత్ర సమరయోధురాలు సరోజిని నాయుడు జయంతి, జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల బిజెపి నాయకురాలు కొండ మీరతాయి సభాత్ కృష్ణ మహిళ ఉద్యోగినీలు, మహిళలను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ మహిళలతోపాటు, తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా అధికారులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి మహిళలే మహారాణులు అని, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో మహిళలను గౌరవించడం భారత సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోయిని బాలయ్య పాల్గొన్నారు.

## చెరువులో స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి

**సూర్య బీబీపేట్**

మండల కేంద్రం లోతేదీ 11.02.2026 నాడు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బీబీపేట గ్రామానికి చెందిన మద్దూరి దేవరాజు తండ్రి కిష్టయ్య, వయసు 35 సంవత్సరాలు, కులము చాకలి, వృత్తి కులవృత్తి గారు తన భార్య మరియు ముగ్గురు పిల్లలతో కలిసి బీబీపేట గ్రామ చెరువు వద్దకు పోయి అక్కడ వారు బట్టలను ఉతుక్కొని తర్వాత మృతుడు స్నానం చేసే క్రమంలో నీళ్లలో నుండి బయటకు అనగా ఒడ్డుకు వచ్చే క్రమంలో దమ్ము ఆగక ప్రమాదవశాత్తున నీళ్లలో మునిగిపోయి ఈరోజు తేదీ 13.02.2026 నాడు ఉదయం 6.30 గంటల ప్రాంతంలో చనిపోయి తేలి కనబడినాడు. ఇట్టి విషయంలో మృతుని భార్య మద్దూరి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు ఎం శంకరయ్య హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి పరిశోధన చెప్పటనైన

# కామారెడ్డి మున్సిపల్ కింగ్ మేకర్ బీఆర్ఎస్

## కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలు: కింగ్ మేకర్‌గా బీఆర్ఎస్ --- చైర్మన్ పదవి కోసం ఉత్కంఠ.......?

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర పరిస్థితిని సృష్టించాయి. ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మున్సిపల్ చైర్మన్ పదవి కోసం రాజకీయ సమీకరణాలు కీలకంగా మారాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ కింగ్ మేకర్‌గా నిలవడం ప్రస్తుతం ప్రధాన చర్చగా మారింది.మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 19 స్థానాలు గెలుచుకుంది. తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది ముఖ్యమైన విజయంగా భావిస్తున్నప్పటికీ, మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు అవసరమైన మెజారిటీ మాత్రం సాధించలేకపోయింది. మరోవైపు బీజేపీ పార్టీ 16 స్థానాలు గెలుచుకుని రెండో స్థానంలో నిలిచింది.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మొత్తం 11 స్థానాలు గెలుచుకున్నప్పటికీ, ప్రస్తుతం రాజకీయ సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే స్థితికి చేరుకుంది. అదనంగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు.మున్సిపల్ చైర్మన్‌ను ఏర్పరచడానికి మొత్తం 25 స్థానాల మద్దతు అవసరం. ప్రస్తుతం ఏ పార్టీకి కూడా స్వతంత్రంగా ఆ సంఖ్య లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ మద్దతు అత్యంత కీలకంగా మారింది. బీఆర్ఎస్ ఎవరికి మద్దతు ఇస్తుందనే అంశంపైనే కామారెడ్డి మున్సిపాలిటీలో తదుపరి చైర్మన్ ఎవరు అన్నది నిర్ణయించబడనుంది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ మద్దతు కోసం రాజకీయ చర్చలు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో జరిగే రాజకీయ పరిణామాలు కామారెడ్డి మున్సిపల్ పాలన దిశను నిర్ణయించనున్నాయి.స్థానిక రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొన్న ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ తీసుకునే నిర్ణయం కీలకమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎంఎల్ఏ గంప గోవర్ధన్ తీసుకునే నిర్ణయము పై మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు

# మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ అభ్యర్థులు.

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయాన్ని సాధించారు,కారు పల్టీలు కొట్టింది కమలం రెక్కలు ఊడిపోయాయి పది స్థానాలతో ప్రభుత్వానికే పట్టం కట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఎల్లారెడ్డిలో బారాస మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గట్టి ప్రయత్నం చేశారు ఓకేఒక వార్డు కైవసం, చేసుకున్నారు ఖాతా తెరవని బిజెపి కి డిపాజిట్లు గల్లంతయినట్లు తెలుస్తోంది.రాష్ట్ర నాయకుల ప్రచారం మున్సిపాలిటీ ప్రజలపై ఈ మాత్రం ప్రభావం చూపలేదు .ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఎంతో కష్టపడిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు 12 వార్డుల్లో ఒక్క వార్డు ను మాత్రమే ప్రజలు కారులో కూర్చోబెట్టారు . ముమ్మర ప్రచారం, చేసిన, ప్రజలు సానుభూతి చూపకపోవడం, పట్ల ఎల్లారెడ్డి పట్టణంలోని మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గెలుపు ఓటమికి నాంది అని, అంటూ ఒకవైపు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



### ఖాతా తెరవని బిజెపి పార్టీ అభ్యర్థులు

భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నుండి రెండో టర్ములో కూడా ఒక్క వార్డ్ లో కూడా ఖాతా తెరవకపోవడం నాయకుల నిర్లక్ష్యమే దీనికి నిదర్శనమని పార్టీ నాయకుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉన్నప్పటికీ కేంద్రం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో నిధులు అందించినప్పటికీ భారతీయ జనతా పార్టీ గల్లీలో గెలవకపోవడం కారణమేమిటని పలువురు భాజపా నాయకుల నిర్లక్ష్యమే దీని కారణమని పలువురు బిజెపి సానుభూతిపరులు మండిపడుతున్నారు.

### 12 స్థానాలకు పది స్థానాలు గెలుచుకున్నాం...!

అధికార కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి పురపాలక పట్టణంలో 12 స్థానాల్లో పోటీ చేసి ప్రభుత్వం అధికార పార్టీ అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ చేసిన సేవలు కృషి పట్ల ప్రజలు సంతృప్తి చెంది కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్ని రకాల ప్రయత్నాలు చేసిన పజలను ఏ విధంగా మార్చలేరని ప్రజలకు ప్రభుత్వం పై ఎంతో నమ్మకం ఉందని అందుకే ప్రజలు 10 వార్డులకు పట్టం కట్టారని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు. రోడ్డుపై బైఠాయించడం భయభ్రాంతులకు గురి చేయడం ఎన్నో నిందలు వేసి ప్రజల మధ్యలో చేరి తప్పుడు ప్రచారం చేసిన వారికి ప్రజలు నేడు బుద్ధి చెప్పారని ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలే నేడు గెలుపుకు నిదర్శనమని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు ఇంటింటికి అందుతాయని ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పెన్షన్లు పేదవారికి బియ్యం ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అలాగే రైతులకు రైతుబంధు వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రజల పక్షాన ప్రభుత్వం ఉన్నదని అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రకటనలో తెలిపారు.12 వార్డులకు గాను ఒకటో వార్డు తమ్మల గాయత్రి, రెండవ వార్డుకు మంచిర్యాల మహేశ్వరి, మూడవ వార్డుకు కౌసర్ బేగం, నాలుగో వార్డ్, దుంపల మంజుల, ఐదవ వార్డ్ అట్కరి చంద్రయ్య, ఆరో వార్డు కు సయ్యద్ గఫర్, ఏడవ వార్డు మతమాల భాగ్యవతి, ఎనిమిదో వార్డ్ స్వతంత్ర అభ్యర్థి సిద్ధి శ్రీధర్ గుప్తా, 9వ వార్డుకు గాదె తిరుపతి, పదో వార్డు పద్మ శ్రీకాంత్, 11వ వార్డు రామగళ్ళ లక్ష్మి (బి ఆర్ ఎస్) 12వ వార్డ్ కు ఎరుకల దశరథం గెలిచారు.

# మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశాం

## కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**

శుక్రవారం వెలువడిన మున్సి పాలిటీల ఎన్నికల ఫలితాల్లో కామారెడ్డి జిల్లాలో క్లీన్ స్వీప్ చేశామని కామారెడ్డి జిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. మున్సిపా లిటీల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన బిచ్కుంద లో మాట్లాడా రు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో బడుగు బలహీన వర్గాలకు పేదలకు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారు అన్నారు.

# ఇసన్నపల్లిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని ఇసన్నపల్లి గ్రామంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ మేకల రాములు చెప్పారు. శుక్రవారం గ్రామంలోని రెండవ వార్డ్ పరిధిలో నీటి ఎద్దడి నివారణకు నూతన మోటర్ పంపును బిగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ సభ్యుడుఈర్ల శివరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్ 02**



మండలంలోని కంచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో టిపి సిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి పాల్గొని గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం పేదల కలను నిజం చేస్తోంద న్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్,గ్రామ సర్పంచ్ గొల్ల అరుణ స్వామి,మరియు గ్రామ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేత నల్లూర్

**సూర్య బాల్కొండ ముప్కాల్**




గత నాలుగు రోజులుగా ముప్కాల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న క్రికెట్ పోటీలు శుక్రవారం రోజుతో ముగిసినట్లు అఖిల్ స్మారక టోర్న మెంట్ నిర్వహిస్తున్న భారత్ యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా ఎస్సై కిరణ్ పాల్ పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మొత్తం 20 జట్లు పాల్గొనగా నల్లుర్ జట్టు విజేతగా నిలిచిందని అన్నారు. విజేతకు రూ.10 వేల నగదుతో పాటు షీల్డ్ ను, రన్నర్ గా నిలిచిన దూద్ గాం జట్టుకు రూ.5 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ పాల్,నాయకుడు సంతోష్ , మాజి జెడ్పీటీసీ జోగు సంగీత, నర్సింగ్ దాస్, సతీశ్,మాయూర్, మనీష్,నవీన్,ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య- బిక్కనూర్**

మద్యం సేవించి వాహనాన్ని నడిపిన కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గురువారం మండల కేంద్ర శివారులో పోలీసులు తనిఖీలు చేస్తుండగా మద్యం సేవించి వాహనాన్ని నడుపుతున్న పట్టణానికి చెందిన కాసిం అనే వ్యక్తిని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ అతడికి ఒక రోజు జైలు శిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడివితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.